తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
ఖమ్మం - నల్లగొండ
భద్రాద్రి కొత్తగూడెం సూర్యాపేట యాద్రాద్రి భువనగిరి
సోమవారం 04 ఆగష్టు 2025
పేజీలు : 8
Follow :

## శాంతి భద్రతల పరిరక్షణకు పోలీసులు కృషి చేయాలి

### డి.ఎస్.పి ప్రసన్నకుమార్



**పెన్ పహాడ్ ఆగస్ట్ 03 (జనంసాక్షి)** మండలంలోని గ్రామాల్లో శాంతి భద్రతల పరిరక్షణకు పోలీసులు కృషి చేయాలని సూర్యాపేట డిఎస్పి ప్రసన్నకుమార్ అన్నారు ఆదివారం స్థానిక పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా సందర్శించి రికార్డులను పరిశీలించి మాట్లాడారు డ్రగ్స్, గంజాయి లాంటి మత్తు పానీయాలకు యువత దూరంగా ఉండాలని గంజాయి లాంటి మత్తు పదార్థాలను అమ్మిన సేవించిన కఠిన చర్యలు ఉంటాయన్నారు గ్రామాల్లో ప్రజలు సైబర్ నేరాలకు గురికాకుండా అవగాహన కల్పించాలని సోషల్ మీడియాలో అనుచిత పోస్టులను పెట్టొద్దని ప్రజలకు విజ్ఞప్తి చేశారు గ్రామాల్లో జరుగుతున్న దోపిడీ దొంగతనాలను అరికట్టేందుకు పోలీసులు నిఘా పెట్టాలని సూచించారు స్థానిక స్టేషన్లో అందిన ఫిర్యాదులకు వెంటనే స్పందించాలని సిబ్బందికి తెలిపారు పోలీస్ స్టేషన్ పరిసర ప్రాంతాలను శుభ్రంగా ఉంచుకోవాలని స్టేషన్కు కావలసిన అవసరాలను తమ దృష్టికి తీసుకొస్తే వాటిని అందించేందుకు ఏర్పాటు చేస్తామని తెలిపారు గత నెల మూడో తారీఖున మండలంలోని లింగాల గ్రామ రెవిన్యూ శివారులో జరిగిన భూవివాదంలో ఘర్షణకు పాల్పడిన నల్లగొండ జిల్లా అన్నెపర్తి 12 వ బెటాలియన్ లో హెడ్ కానిస్టేబుల్స్ గా విధులు నిర్వహిస్తున్న నేరేడుచర్ల మండలం బక్కయ్య గూడెం గ్రామానికి చెందిన శానం నాగేంద్రబాబు శానం లక్ష్మణ్ రావులపై స్థానిక పోలీస్ స్టేషన్లో ఎస్సై కస్తాల గోపికృష్ణ కేసు నమోదు చేయగా బెటాలియన్ కమాండెంట్ కె వీరయ్య సస్పెన్షన్ వేటు వేశారని వెల్లడించారు నేరాలకు పాల్పడిన ప్రతి ఒక్కరిపై కఠిన చర్యలు ఉంటాయని వాహన తనిఖీల్లో వాహనదారులు పోలీసులకు సహకరించాలని డ్రంకెన్ డ్రైవ్ కేసులకు గురి కావద్దని తెలిపారు ఈ కార్యక్రమంలో రూరల్ సీఐ రాజశేఖర్, ఎస్సై గోపికృష్ణ, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

- యువత డ్రగ్స్ గంజాయి లాంటి మత్తు పానీయాలకు దూరంగా ఉండాలి
- సోషల్ మీడియాలో అనుమతి లేని పోస్టులపై చర్యలు తీసుకోవాలి
- సైబర్ నేరాలకు గురికాకుండా గ్రామాల్లో ప్రజలకు అవగాహన కల్పించాలి
- భూవివాదంలో ఘర్షణ పాల్పడిన ఇరువురు హెడ్ కానిస్టేబుల్స్ సస్పెండ్ చేసినట్లు వెల్లడి



## ఉమ్మడి అన్నారం గ్రామంలో బోనాల పండుగకు షెడ్యూల్ ఖరారు

### సొంత ఖర్చులతో పండుగలను నిర్వహించేందుకు ముందుకొచ్చిన తండు ఎల్లయ్య

**పెన్ పహాడ్ ఆగస్టు 03 (జనంసాక్షి) :** మండల పరిధిలోని ఉమ్మడి నాగులపాటి అన్నారం గ్రామంలో బోనాల, ముత్యాలమ్మ, కనకదుర్గమ్మ పండుగలను నిర్వహించేందుకు అన్ని రాజకీయ పార్టీలకు సంబంధించిన నాయకులు, గ్రామస్తుల సమక్షంలో ఆదివారం షెడ్యూల్ ఖరారు చేశారు ఈ పండుగలను ఈనెల 14న బోనాల ముత్యాలమ్మ పండుగ,15న కనకదుర్గమ్మ పండుగలను వన భోజనాలను నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ పండుగలకు అయ్యే ఖర్చును నాగులపాటి అన్నారం బ్రిడ్జి గ్రామానికి చెందిన తండు ఎల్లయ్య తన సొంత ఖర్చులతో నిర్వహిస్తానని ముందుకు వచ్చారు. తండు ఎల్లయ్యను ఉమ్మడి అన్నారం గ్రామానికి చెందిన ప్రజలు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడిఅన్నారం గ్రామానికి చెందిన నాయకులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## హిందూ ముస్లిం సోదర భావానికి ప్రతీకగా నిలిచిన మొహమ్మద్ సాజిద్ హుస్సేన్

- శివాజీ నగర్ లో ఘనంగా బోనాలు
- కమిటీ సభ్యులకు సత్కరించిన 12వ వార్డు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మహమ్మద్ సాజిద్ హుస్సేన్

**దేవరకొండ, ఆగస్టు 03(జనం సాక్షి)** దేవరకొండ పట్టణంలోని శివాజీ నగర్ 12వ వార్డులో చిన్నోడు ఆధ్వర్యంలో బోనాల పండుగను అంగరంగ వైభవంగా,అత్యంత భక్తిశ్రద్ధలతో బోనాల పండుగను జరిపారు. ఈ కార్యక్రమానికి 12వ వార్డు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మొహమ్మద్ సాజిద్ హుస్సేన్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. అనంతరం వారు బోనాల కమిటీ సభ్యులందరికీ శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం 12వ వార్డు కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి మొహమ్మద్ సాజిద్ హుస్సేన్ మాట్లాడుతూ బోనాల పండుగకు తనను ముఖ్యఅతిథిగా పిలవడం చాల సంతోషంగా ఉందని, ఈ సందర్భంగా ప్రజలందరూ సుఖసంతోషాలతో కులమత బేధాలు లేకుండా అందరూ కలిసికట్టుగా జీవించాలని సూచించారు. బోనాలు తెలంగాణ రాష్ట్రంలో గ్రామ దేవతలకు కృతజ్ఞతలు తెలుపుతూ జరుపుకునే ఏకైక పండుగ ఈ బోనాలు అని అన్నారు. చిన్నోడు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ బోనాలలో మహిళలు, కమిటీ సభ్యులు పాల్గొని గ్రామాల ప్రజలు ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉండాలని మహిళలు గ్రామ దేవతలకు నైవేద్యాన్ని సమర్పించి ముత్యాలమ్మ తల్లికి పసుపు, కుంకుమలతో చీరలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.



### భీమనపల్లి గ్రామంలో

## వెలగని విద్యుత్ వీధి దీపాలు..!

- నిర్లక్ష్యం ధోరణిలో అధికారులు
- నిధులు లేవంటూ వెటకారంగా ప్రజలకు సమాధానం



**పి.ఏ.పల్లి/గుడిపల్లి,ఆగష్టు 03(జనంసాక్షి)** గుడిపల్లి మండలం భీమనపల్లి గ్రామంలో కొన్ని రోజులుగా వీధి దీపాలు వెలగకపోవడంతో ప్రజలు చీకట్లో మగ్గుతున్నారు.స్థానిక పంచాయతీ కార్యదర్శి దృష్టికి తీసుకెళ్లినా కూడా లాభం లేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.వర్షాకాలం కావడంతో వీధుల్లో విష సర్పాలు సంచరిస్తున్నాయనీ,వీధిలైట్లు లేకపోవడం వల్ల పాము కాటుకు గురయ్యే అవకాశం ఉందని ప్రజలు వాపోతున్నారు. అధికారుల దృష్టికి ఎన్నిసార్లు తీసుకెళ్లిన పట్టించుకోవడంలేదని అన్నారు.నిధులు రాలేదంటూ.. మాకే వేతనాలు సవ్యంగా ఇవ్వడంలేదని.. ఇక వీధి దీపాలు ఎక్కడేస్తారని వెటకారంగా సమాధానం చెబుతున్నట్లు గ్రామస్తులు వాపోతున్నారు.ఎస్సీ కాలనీలో దీపాలు వెలగక చీకట్లో వృద్ధులు,పిల్లలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. మండల అధికారులు స్పందించి సంబంధిత అధికారులతో మాట్లాడి వీధి దీపాలు వేసేందుకు చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## ఉచిత వైద్య శిబిరాల ఏర్పాటు అభినందనీయం..!

### ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి..



**మిర్యాలగూడ, ఆగస్టు 3(జనంసాక్షి)** పేద ప్రజల ఆరోగ్యం కోసం ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేయటం అభినందనీయమన్నారు మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్). ఆదివారం పట్టణంలోని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఓజోన్ హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉచిత మెగా వైద్య శిబిరాన్ని సతీమణి మాధవితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా బిఎల్ఆర్ మాట్లాడుతూ నియోజకవర్గం లోని ప్రజల కోసం మెరుగైన విద్య వైద్యం అందించేందుకు తాను నిరంతరం కృషి చేస్తున్నానని, తన కృషిలో భాగంగా స్వచ్ఛంద సంస్థలు రైస్ మిల్లర్స్ పలువురు ప్రైవేట్ ఆసుపత్రుల యాజమాన్యాలు ముందుకు వచ్చి తమ వంతు సహాయ సహకారాలు అందించటం శుభసూచకం అన్నారు. ఈ శిబిరంలో రోగులకు జనరల్, ఆర్థో, న్యూరో, కార్డియాలజీ, ఆప్తమాలజీ, ఈసీజీ,2డి ఈకో, బిపి, షుగర్ పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులను ఉచితంగా అందజేశారు. ప్రముఖ జనరల్ సర్జన్ డాక్టర్ భరత్ కుమార్, కార్డియాలజిస్ట్ డాక్టర్ సురేష్ గుడే, న్యూరో సర్జన్ డాక్టర్ నిఖిల్ దేశ్ ముఖ్, ఆర్థోపెడిక్ డాక్టర్ కళ్యాణ్, గైనకాలజిస్ట్ డాక్టర్ అరుణ, జనరల్ ఫిజీషియన్ డాక్టర్ ఇంద్రసేనారెడ్డిలు వైద్య సేవలు అందించారు. ఇంత మంచి కార్యక్రమాన్ని నిర్వహించిన ఓజోన్ హాస్పిటల్ డైరెక్టర్స్ మధుసూదన్ రెడ్డి, రవీందర్ రెడ్డిలను ఎమ్మెల్యే ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నూకల వేణుగోపాల్ రెడ్డి, గాయం ఉపేందర్ రెడ్డి, గోదాల జానకిరామ్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ క్రికెటర్ జానీ, కాంగ్రెస్ నాయకులు బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

# మోటార్ సైకిల్, బ్యాటరీల దొంగతనాలకు పాల్పడుతున్న ఇద్దరు వ్యక్తులు అరెస్ట్

## కేసు వివరాలను వెల్లడిస్తున్న చండూర్ సీఐ కే ఆదిరెడ్డి..



**కనగల్లు, ఆగస్టు 3 (జనంసాక్షి)**
ద్విచక్ర వాహనంతో పాటు 20 బ్యాటరీలను దొంగిలించిన విషయంలో పట్టుబడ్డ ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు చేసి రిమాండ్కు పంపుతున్నట్లు సీఐ కే ఆదిరెడ్డి తెలిపారు సీఐ ఆదిరెడ్డిఈ కేసుకు సంబంధించన వివరాలను వెల్లడిస్తూకనగల్లు పోలీసులు ఆదివారం వాహనముల తనిఖీలు భాగంగా కనగల్ ఎక్స్ రోడ్ నుండి దేవరకొండ వైపు వెళుతున్న బజాజ్ ఆటో నెంబర్ ఏపి24ఓ5505 గల ఆటో తోపాటు ఫ్యాషన్ ప్రో బైక్ నడుపుతున్న నల్లగొండ పట్టణంలోని గొల్లగూడ ప్రాంతానికి చెందిన సముద్రాల కృష్ణ, నల్లగొండ పట్టణంలోని ఉస్మాన్ పుర ప్రాంతానికి చెందిన ఫేక్ జిల్లా నీ అను ఇద్దరు వ్యక్తులు పోలీసులను చూసి ఆటోను తిరిగి వెనుకకు ఒక్కసారిగా మలుపుకోవడంతో అనుమానం వచ్చిన పోలీసులు వారిని వెంబడించి పట్టుకున్నారు ఆటోను తనిఖీ చేయగా ఒక మోటార్ సైకిల్, 20 బ్యాటరీలు, 24 వేల నగదు, ఒక మొబైల్ ఫోన్, వారి వద్ద నుండి పోలీసులు స్వాధీనం పరచుకొని మరింత విచారించగా జూలై 27న మండలంలోని కే.బి తండా చెందిన కోమటిరెడ్డి కర్ణాకర్ రెడ్డి యొక్క మోటార్ సైకిల్ను రోడ్డు పక్కన ఆపి తమ వ్యవసాయ పొలం వద్దకు వెళ్లి పనులను ముగించుకొని తిరిగి వచ్చేసరికి మోటార్ సైకిల్ కనిపించకపోవడంతో కర్ణాకర్ రెడ్డి కనగల్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగింది. ఇదిలా ఉంటే కొందరు తమ సొంత వాహనాలలో బ్యాటరీలు పోయినవని కనగల్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదులు చేయగా అట్టి ఫిర్యాదుల మేరకు తనిఖీలు చేపట్టడంతో వీరి వద్ద నుండి ఒక మోటార్ సైకిల్, నిలిపి ఉన్న ఆటోలలోని 4 బ్యాటరీలతో పాటు, జి ఎడవల్లి గ్రామ సమీపంలోని ఎన్.వి.కె ఫంక్షన్ హాల్ పక్కనే పార్కింగ్ చేసిన నాలుగు లారీలను 8 బ్యాటరీలను దొంగిలించినట్లు సముద్రాల కృష్ణ, ఫేక్ జిల్లా నీ ఒప్పుకున్నట్లు సిఐ ఆదిరెడ్డి తెలిపారు. అదే కాకుండా పానగల్లు ప్రాంతంలోని నాలుగు ఆటోలలో 4 బ్యాటరీల తోపాటు మరికొన్ని బ్యాటరీలు కూడా దొంగిలించినట్లు సుమారుగా వీరి వద్దనుండి 20 బ్యాటరీలు స్వాధీనపరచుకున్నట్లు వివరించారు. వీరిని చాకచక్యంగా పట్టుకున్న కనగల్ ఎస్సై కే రాజీవ్ రెడ్డి, పోలీస్ కానిస్టేబుల్ శేఖర్, ఎం రవీందర్ రెడ్డి, బి సురేష్, సిహెచ్ రమేష్, టీ వెంకట్ రెడ్డి పి వెంకన్న లన సిఐ ఆదిరెడ్డి అభినందించారు.

# అక్రమ మద్యం, నిషేధిత గుట్కా పట్టివేత





**చౌటుప్పల్, ఆగస్ట్ 3 (జనంసాక్షి):**
పట్టణ కేంద్రంలో అక్రమ మద్యం విక్రయాలు, నిషేధిత గుట్కా అమ్మకంపై చౌటుప్పల్ ఇన్స్పెక్టర్ మన్మధ కుమార్ నేతృత్వంలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. కిరాణా షాపుల్లో అక్రమంగా మద్యం విక్రయిస్తున్న ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు చేశారు. ప్రభుత్వం నిషేధించిన పాన్ మసాలాలు, గుట్కా ప్యాకెట్లను స్వాధీనం చేసుకున్నారు. ఇన్స్పెక్టర్ మన్మధ కుమార్ మాట్లాడుతూ, ప్రజల ఆరోగ్యానికి ముప్పుగా మారే నిషేధిత పదార్థాలను విక్రయిస్తే కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# ఘనంగా సిద్ధార్థ హైస్కూల్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

## స్నేహితుల దినోత్సవం రోజున కలిసిన పూర్వ విద్యార్థులు




**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):**
జిల్లా కేంద్రంలోని సిద్ధార్థ హైస్కూల్ లో 1989- 90 విద్యా సంవత్సరపు ఎస్ఎస్ సీ బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాన్ని ఆదివారం ఆ పాఠశాలలో ఘనంగా నిర్వ హించారు. ఎన్నో ఏళ్ల తర్వాత కలుసుకున్న వారంతా ఆత్మీయంగా పలకరించు కొని భావోద్వేగానికి లోనయ్యారు. స్నేహితుల దినోత్సవం రోజున ఒక చోట చేరి సందడి చేశారు. ఈ సందర్భంగా స్కూల్ కరస్పాండెంట్ మర్రు హనుమంతరావును ఘనంగా సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తమ పాఠశాలలో చదువుకున్న నాటి విద్యార్థులంతా నేడు వివిధ ఉన్నత స్థాయిలలో ఉండటం పట్ల ఆనంద వ్యక్తం చేశారు. ఎంతో మంది విద్యార్థులు ఉజ్వల భవిష్యత్తుకు సిద్ధార్థ హై స్కూల్ పునాది వేసిందన్నారు. నాటి విద్యార్థులు మాట్లాడుతూ తాము 2013లో మొదటిసారిగా పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని నిర్వహించామన్నారు. తమతో చదువుకున్న విద్యార్థికి ఆర్థిక చేయూతని అందించామని తెలిపారు. మరలా 12 ఏళ్ల తర్వాత స్నేహితుల దినోత్సవం రోజున తామంత ఒకచోట కలుసుకోవటం ఆనందంగా ఉందన్నారు. సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొని ఆనందాన్ని పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో రాధిక, శిరీష, శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, విజయ్ కుమార్, హనుమంతరావు, విజయకృష్ణ, మంజుల, వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# వికలాంగులకు పింఛను పెంచాలి

## బీసీ విద్యార్థి సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి పచ్చిపాల రామకృష్ణ యాదవ్



**మునగాల, ఆగస్టు 3(జనంసాక్షి):**
తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టో ఇచ్చిన హామీ ప్రకారం వికలాంగులకు దివ్యాంగులకు పింఛను పెంచాలని బిసి విద్యార్థి సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి పచ్చిపాల రామకృష్ణ యాదవ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆదివారం మునగాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ, వికలాంగులు దివ్యాంగులైన వారు ప్రభుత్వం ఇచ్చే పింఛను సరిపోక పలు రకాలుగా ఇబ్బందులు పడుతున్నారని, ఇప్పటికైనా ప్రభుత్వం వారి పట్ల కనికరం చూపించాలని ఎంతోమంది దివ్యాంగులు వికలాంగులు పింఛన్ పెంచాలని డిమాండ్ చేస్తున్నారని అన్నారు. ప్రభుత్వం తక్షణమే వికలాంగులు దివ్యాంగుల పింఛన్ పెంచాలని డిమాండ్ చేశారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

## ఆశయ సాధనలో,మా లక్ష్య చేదనలో మార్గదర్శకులైన గురువులకు పాదాభివందనం

### పూర్వ విద్యార్థులం..మేము అపూర్వ విద్యార్థులము



**పి.ఏ.పల్లి,ఆగష్టు 03 (జనంసాక్షి)**
పి.ఏ.పల్లి మండల కేంద్రంలోని స్థానిక జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాలలో 2004-05 సంవత్సరం పదవ తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించుకున్నారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పూర్వ విద్యార్థులు ఆధ్వర్యంలో 2004-05 సంవత్సరంలో పదవ తరగతి చదివిన విద్యార్థులు తమ యొక్క తోటి స్నేహితుల తో కలిసి వారికి చదువు చెప్పిన ఉపాధ్యాయులను పిలిచి స్వాగతించి పూలదండలు, శాలువాలతో సత్కరించి,మెమొంటో లను అందజేసి గౌరవ వందనం చేశారు ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ ఇన్ని సంవత్సరాలకు మేము స్నేహితులందరము కలిసి చదువుకున్న పాఠశాలలో ఈ గెట్ టు గెదర్ ప్రోగ్రాం నిర్వహించుకోవడం,పాత రోజులను, సంతోషకరమైన, బాధాకరమైన, విషయాలను, గుర్తుచేసుకొని మాట్లాడు కోవడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ ప్రతి ఒక్కరి జీవితంలో గుర్తుండే తీపి జ్ఞాపకాలు చిన్నతనంలోనే ఉంటాయని,ఇక్కడ చదవిన విద్యార్థులు ఉన్నత చదువులు అభ్యసించి అత్యున్నత స్థానాల్లో స్థిరపడ్డారని, ఎంత ఎదిగినా ఒదిగి ఉండాలని, తల్లి,దండ్రులను అత్త,మామలను గౌరవించి వారి ఆశీస్సులను ఎప్పుడు పొందాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీధర్ మహమ్మద్ మహేమూద్, విద్యార్థిని విద్యార్థులు రావు, మన్మధ రెడ్డి, కే. మోనా, ఈ వెంకటమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# శ్రావణ మాసం సందడి

## గ్రామ దేవతలకు మొక్కులు చెల్లించిన భక్తులు

**ఖమ్మం (జనంసాక్షి) :**
శ్రావణ మాసం పురస్కరించుకొని ఆదివారం పల్లెల్లో పండుగ వాతావరణం నెలకొంది. గ్రామాల్లో ముత్యాలమ్మ ఆలయాలని సుందరంగా ముస్తాబు చేశారు.. సాంప్రదాయ వస్త్రాలతో మహిళలు అమ్మ వారికి బోనాలు సమర్పించారు. వర్షాలూ సమృద్ధిగా కురవాలని, పంటలు బాగా పండాలని. ప్రజలంతా సుఖ శాంతులతో ఉండాలని ప్రతి ఏటా శ్రావణ మాసంలో బోనాలు చెల్లించటం ఆనవాయితీగా వస్తోంది.





# జర్నలిస్టు సమస్యల పరిష్కారం కోసం కృషి

## జిల్లా గ్రంధాలయ చైర్మన్ అవేస్ చిస్తీ

**భువనగిరి, ఆగస్టు 3(జనంసాక్షి)**
జిల్లాలోని జర్నలిస్ట్ సమస్యల పరిష్కారం కోసం కృషిచేస్తానని యాదాద్రి భువనగిరి జిల్లా గ్రంధాలయ చైర్మన్ ఆవేస్ చిస్తీ అన్నారు. ప్రిన్స్ చౌరస్తాలో యాదాద్రి భువనగిరి ప్రెస్ క్లబ్ 2వ వార్షికోత్సవం సందర్భంగా కేకే కట్ చేసి ఆయన మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి దృష్టి కి తీసుకెళ్లి ప్రెస్ క్లబ్ భవన నిర్మాణానికి కృషి చేస్తానని తెలిపారు. రాబోయే రోజుల్లో జర్నలిస్ట్ లకు ఇందిరమ్మ ఇల్లు కేటాయింపు,నా వంతు



సహాయ సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి గంధమల్ల రాజు,కోశాధికారి ఆరే కుమార్,ప్రచార కార్యదర్శి పాశం నవీన్ సభ్యులు కూరెళ్ల మల్లేశం,ఉదయ్ రెడ్డి, లక్ష్మీ నారాయణ, భువనగిరి కిషన్, ,పానుర్ బాబా,అఫ్జల్, జాకీర్, శివ ,సురేష్, మహేష్,కుమార్, శ్రీనివాస్,రషీద్,సజావుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్ లో కల్లు దుకాణాలు బంద్ చేస్తే ఊరుకునేది లేదు

❍కల్తీ సాకుతో గీత వృత్తిని రూపుమాపాలని కాంగ్రెస్ ప్రభుత్వం చూస్తుంది ❍కులవృత్తులను ఖతం చేయడానికి ప్రభుత్వం ఈ కుట్ర చేస్తుంది..
❍ లిక్కర్ మాఫియా కు అనుకూలంగా నిర్ణయం.. ❍కల్లు దుకాణాల ఎత్తివేత ఆలోచన సిగ్గుచేటు...
❍గౌడ సంఘం రాష్ట్ర నాయకులు మర్రిగూడ మాజీ ఎంపీపీ బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు అనంతుల రాజు గౌడ్

**మర్రిగూడ, ఆగస్టు 3(జనంసాక్షి)**
హైదరాబాద్ లో కల్లు దుకాణాలు బంద్ చేస్తే ఊరుకునేది లేదు అని ఔటర్ రింగ్ రోడ్ పరిధిలో కల్లును విక్రయించకుండా కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర చేస్తుందని గౌడ సంఘం రాష్ట్ర నాయకులు మర్రిగూడ మాజీ ఎంపీపీ బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు అనంత రాజుగౌడ్ విమర్శించారు. ఆదివారం గౌడ సంఘం మండల అధ్యక్షులు పందుల రాములు గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పత్రిక విలేకర్ల సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ కులవృత్తు లను కాపాడుతామని కాంగ్రెస్ ప్రభుత్వం హామీ ఇచ్చిందని కానీ, కులవృత్తుల బాగోగు లపై ప్రభుత్వం దృష్టి సారించడంలేదని ఆదాయం వచ్చే కులవృత్తులను నాశనం చేయాలని ప్రభుత్వం చూస్తోందని విమర్శించారు. లిక్కర్ మాఫీయాకు తలొగ్గి కల్లుగీత వృత్తిని బంద్ చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం భావిస్తోందని అన్నారు. కల్లు దుకాణాలు బంద్ చేస్తే ఊరుకునేది లేదని



హెచ్చరించారు. కల్లు కంపౌండ్ బంద్ చేస్తే ప్రభుత్వాన్ని నడవనీయం అని, మళ్లీ కెసిఆర్ సిఎం కాగానే కల్లు దుకాణాలను తెరిపిస్తామని చెప్పారు. గీత కార్మికులకు ఐదు ఎకరాల పొలం ఇస్తామని, చెట్లపై నుంచి పడి చనిపోతే రూ.10 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇస్తామని ప్రభుత్వం చెప్పిందని గుర్తు చేశారు. కల్లు కంపౌండ్‌ను నిషేధిస్తామని ప్రభుత్వం లీకులు ఇస్తోందని, లిక్కర్ కంపెనీల కమీషన్లకు కక్కుర్తిపడి, లిక్కర్ మాఫియాకు తలొగ్గి కల్లు కాంపౌండ్ బంద్ చేయాలని చూస్తున్నారని ఆరోపించారు. కల్తీ పాలు అరికట్టడంపై ప్రభుత్వం ఎందుకు దృష్టిపెట్టడం లేదని ప్రశ్నించారు.కల్లు కల్తీ అవుతుంటే ఎక్సైజ్ శాఖ అధికారులు నిద్రపోతున్నారా, కల్లు కల్తీ కాకుండా చూసుకునే బాధ్యత ప్రభుత్వంపై, ఎక్సైజ్ శాఖ అధికారులపై లేదా అని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని అధికారులను ప్రశ్నించారు. ఎక్సైజ్ శాఖ అధికారుల కండ్లు కప్పి కొంత మంది కల్తీ కల్లు తయారు చేసి విక్రయించి అమాయక ప్రజల ప్రాణాలు బలి తీసుకుంటున్న అలాంటి వ్యక్తులను పట్టుకొని శిక్షించాల్సిన ప్రభుత్వం వారిని కట్టడి చేయడంలో విఫలమై ఔటర్ రింగ్ రోడ్ పరిధిలో కల్లును విక్రయించకుండా నిషేధించడానికి ఆలోచన చేయడం ప్రభుత్వానికి సిగ్గుచేటని విమర్శించారు. ఈ కార్యక్రమంలో మర్రిగూడ పిఎసిఎస్ చైర్మన్ పందుల యాదయ్య గౌడ్, వైస్ ఎంపీపీ కట్కూరి వెంకటేష్ గౌడ్, నాయకులు పంతంగి శ్రీనివాస్ గౌడ్, సుంకరి మల్లేష్ గౌడ్, గౌడ సంఘం నాయకులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ సిబ్బందికి వేతనాలు పెంచాలి

**సిబ్బందిని అందరిని 2వ పిఆర్సి పరిధిలోకి తీసుకురావాలి**

**సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు బచ్చలకూర స్వరాజ్యం**



**మునగాల, ఆగస్టు 3(జనంసాక్షి):**
గ్రామ పంచాయతీ ఉద్యోగ కార్మికుల సేవలను గుర్తించి వేతనాలు పెంచాలని సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు బచ్చలకూర స్వరాజ్యం ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. ఆదివారం గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ ఎండ్ వర్కర్స్ సిఐటియు అనుబంధం మండల కమిటీ సమావేశం మామిడి వెంకన్న అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశ%శీ%లో సీఐటీ యూ జిల్లా కమిటీ సభ్యులు బచ్చలకూర స్వరాజ్యం మాట్లాడుతూ, గ్రామాలలో పారిశుద్ధ్యం, మంచినీటి సరఫరా, వీధిలైట్లు, డంపింగ్ యార్డ్స్, హరితహారం, పల్లె ప్రకృతి వనాలు, వైకుంఠ ధామాలు తదితర పనులు వివిధ కేటగిరీల వారీగా పనిచేస్తు.. అనారోగ్యాలు రాకుండా ప్రజల ఆరోగ్యాలను కాపాడుతూ పంచాయతీ కార్మికులుగా సేవలందిస్తున్న కార్మికులను ఉద్యోగాలను పర్మినెంట్ చేయాలని, జీవో నెంబర్ 51ని సవరించాలని, మల్టీ పర్పస్ వర్కర్ విధానాన్ని రద్దు చేయాలని, కేటగిరీల వారీగా వేతనాలు పెంచాలని, కారోబార్ బిల్ కలెక్టర్లను స్పెషల్ స్టేటస్ కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ ఎండ్ వర్కర్స్ యూనియన్ మండల కార్యదర్శి వెంకన్న, ఉపాధ్యక్షులు టి. ముత్తయ్య, ఎం ముత్తయ్య, బి పరుశు రాములు, ఎస్ నాగరాజు, జి ప్రసాద్, రఘు, నరసయ్య, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# వృద్దులకు మానసిక వికలాంగులకు చేయూత

## కంకణాల ప్రవీణ వెంకట్ రెడ్డి

**చింతపల్లి,03(జనంసాక్షి)**
కంకణాల ప్రవీణ వెంకట్ రెడ్డి జన్మదిన సందర్భంగా వారి అభిమాని మొగుతాల శంకర్ గౌడ్ ఆధ్వర్యంలో హైదరాబాద్ లోని మాతృదేవోభవ మానసిక అనాథ ఆశ్రమంలో శివునికి ప్రత్యేక పూజలు నిర్వహించి మానసిక వికలాంగులను,వృద్దులను



పరామర్శించి మానసిక వృద్దులను యువతను చేరదీసి వారి ఆలన పాలన చూస్తున్న మాతృ దేవోభవ ఫౌండేషన్ యాజమాన్యాన్ని కంకణాల ప్రవీణ వెంకట్ రెడ్డి అభినందించారు. అక్కడ పరిస్థితి చూసి చలించిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు పూల యాదయ్య వృదులకు చేయూత నివ్వడం కోసం కంకణాల ప్రవీణ వెంకట్ రెడ్డి జన్మదిన సందర్భంగా 21,116/-( ఇరవై ఒక్కవేల నూట పదహారు రూపాయలను) ఆర్థిక సహాయం అందించారు.ఇలాంటి వారిని చేరదీసి సేవ చేయడం దైవ కార్యమని వారికి సేవ చేసే కార్యక్రమంలో మా జన్మదిన సందర్భంగా పాలు పంచుకోవడం చాలా సంతోషాన్ని ఇచ్చింది.ఈ కార్యక్రమంలో కంకణాల అభిమానులు బిఆర్ఎస్ పార్టీ నాయకులు పూల యాదయ్య, బాదేపల్లి నీరంజన్,సిమర్ల శ్రీను యాదవ్,ధన్ రాజ్,నందు రెడ్డి,లికిత్ రెడ్డి,పవన్, తదితరులు పాల్గొన్నారు.

# తిరుమలేష్ కుటుంబానికి అండగా ఉంటాం

**సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి):**
సూర్యాపేట పట్టణంలోని వివిధ పాఠశాలలు,కళాశాలల్లో పని చేసిన సీనియర్ ఫిజిక్స్ లెక్చరర్ తిరుమలేష్ శుక్రవారం రాత్రి మరణించారు.శనివారం రాత్రి జిల్లా కేంద్రంలోని తెలంగాణ తల్లి



విగ్రహం వద్ద తెలంగాణ ప్రైవేట్ ఉపాధ్యాయ సంఘం జిల్లా,పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఆయన మృతికి సంతాపం వ్యక్తం చేసి తిరుమలేష్ చిత్రపటానికి ఘన నివాళులు అర్పించారు.అనంతరం ఆ సంఘ నాయకులు మాట్లాడుతూ తిరుమలేష్ కుటుంబానికి అండగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రైవేట్ ఉపాధ్యాయ సంఘం సూర్యాపేట జిల్లా అధ్యక్షులు పిల్లలమర్రి కలింగం, పట్టణ అధ్యక్షుడు కంచి వెంకన్న, గౌరవ సలహాదారుడు జానయ్య, ప్రధాన కార్యదర్శి బొమ్మకంటి ఉపేందర్, ఉపాధ్యక్షులు రాజశేఖర్, మహేష్ యాదవ్, జిల్లా ట్రెజరర్ బాలకృష్ణ, సహాయ కార్యదర్శి లక్ష్మణ్, కార్యవర్గ సభ్యులు రాపర్తి నాగరాజు, గాజుల లక్ష్మణ్, పట్టణ కమిటీ ఉపాధ్యక్షులు వెంకటేశ్వర్లు, లింగయ్య, ప్రధాన కార్యదర్శి ఇటికల సైదులు, సంయుక్త కార్యదర్శి గురుమూర్తి, కోశాధికారి నాగులు, సహాయ కార్యదర్శి సుధాకర్ రెడ్డి, కార్యవర్గ సభ్యులు మందుల వెంకన్న, జనార్ధన చారి,తెలంగాణ లెక్చరర్స్ ఫోరం అధ్యక్షులు గోపీనాథ్, ప్రైవేట్ అధ్యాపకులు నాగలింగం, వెంకటరెడ్డి, రమేష్ గౌడ్ ,మల్లికార్జున్, గోపి, హాఫీజ్ తదితరులు పాల్గొన్నారు.



## దమ్మపేటలో నలుగురు దొంగలు అరెస్ట్

**దమ్మపేట ఆగస్టు 3 (జనంసాక్షి):**
దమ్మపేట మండలం ముద్దులగూడెం గ్రామం క్రాస్ రోడ్డు వద్ద దమ్మపేట పోలీసుల ఆధ్వర్యంలో వాహన తనిఖీలు నిర్వహించారు.ఈ తనిఖీలలో భాగంగా ఒక ఆటోలో నలుగురు వ్యక్తులు అనుమానాస్పదంగా కనిపించడంతో వారిని విచారించగా వారు బాలరాజు గూడెం గ్రామంలో ఒక ఇంటిలో కొమ్మనబోయిన సీతారాములు అనే వ్యక్తి దొంగలించిన సొమ్మును వీరి ద్వారా అమ్మడానికి సత్తుపల్లి నుండి జంగారెడ్డిగూడెం వెళుతుండగా నలుగురు వ్యక్తులను ఈరోజు దమ్ము పేట పోలీసు లు అరెస్టు చేసి వారి దగ్గర నుండి 92 గ్రాముల బంగారు ఆభరణాలు స్వాధీన పరుచుకొన్నారు.అట్టి నిందితులకు సంబంధించిన నాలుగు మొబైల్ ఫోన్సు,ఒక ఆటోను సీజ్ చేయడం జరిగింది,మరొక నిందితుడు కొమ్మనబోయిన సీతారాములు పరారీలో ఉన్నట్లు దమ్మపేట ఎస్సై సాయి కిషోర్ రెడ్డి తెలిపారు.

## ప్రశాంతంగా ముగిసిన నీట్ పీజీ పరీక్ష

✧215 మంది అభ్యర్థులు హాజరు
✧జిల్లా అదనపు కలెక్టర్ పి.రాంబాబు



**సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి):**
నీట్ పిజి పరీక్ష సందర్భంగా ఎలాంటి అవాంచనీయ సంఘటనలు చోటు చేసుకోలేదని, పరీక్ష ప్రశాంతంగా ముగిసినట్లు జిల్లా అదనపు కలెక్టర్ పి.రాంబాబు తెలిపారు.ఆదివారం ఎస్వీ ఇంజనీరింగ్ కాలేజీలో నీట్ పీజీ పరీక్ష కేంద్రాన్ని పరిశీలించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ సూర్యాపేట పట్టణంలోని ఎస్వీ ఇంజనీరింగ్ కాలేజీలో 179 అభ్యర్థులకు గాను 171 మంది హాజరయ్యారని, 8 మంది గైర్హాజరు, కోదాడ సన ఇంజనీరింగ్ కాలేజీ నందు 50 మందికి గాను 44 మంది హాజరు కాగా 6 మంది గైర్హాజరయ్యారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ జయలత, తహసీల్దార్ కృష్ణయ్య,అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## కొనసాగుతున్న మూల మంత్రం హెూమాలు

**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):**



జిల్లా కేంద్రంలోని శ్రీ వేంకటేశ్వర స్వామి దేవస్థానంలో పవిత్రోత్సవములు కొనసాగుతున్నాయి. రెండవ రోజు అగ్ని ప్రతిష్ట, మూల మంత్ర హెూమాలు, శ్రీపాంచరాత్ర ఆగమ పండితులు యజ్ఞాచార్యులు నల్లాన్ చక్రవర్తుల హరిచరణ్ ఆచార్యుల ఆధ్వర్యంలో స్వామివారికి పవిత్ర మాల అలంకరణ నిర్వహించారు. యాగశాలలో ద్వార, తోరణ, ధ్వజ, కుంభ ఆరాధనలు నిర్వహించి యజ్ఞ కుండంలో అగ్నిప్రతిష్ట చేసి మూల మంత్ర హెూమాలు నిర్వహించి, నిత్య పూర్ణాహుతి కొనసాగించారు. అనంతరం స్వామివారికి నివేదన, భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు నల్లాన్ చక్రవర్తుల వేణుగోపాలాచార్యులు, కార్యనిర్వహణ అధికారి శ్రీనివాసరెడ్డి, అర్చకులు సంకర్షణాచార్యులు, శ్రీహరి ఆచార్యులు, ఫణికుమార్ ఆచార్యులు, భక్తులు పాల్గొన్నారు.

# క్రీడలతో స్నేహభావం పెంపొందుతుంది

**వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి**



**సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి):**
క్రీడలతో స్నేహభావం పెంపొందుతుందని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి అన్నారు.ఆదివారం సూర్యాపేట పట్టణంలోని పబ్లిక్ క్లబ్ బ్యాడ్మింటన్ ఇండోర్ స్టేడియంలో ఎస్ఎస్ స్పోర్ట్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సూర్యాపేట పట్టణ స్థాయి బ్యాడ్మింటన్ టోర్నమెంట్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించి మాట్లాడారు. సూర్యాపేట పట్టణ స్థాయి బ్యాడ్మింటన్ టోర్నమెంట్ నిర్వహించడం అభినంద నీయన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం క్రీడల అభివృద్ధికి అన్ని విధాలుగా కృషి చేస్తుందని తెలిపారు.ఇలాంటి టోర్నమెంట్లు మున్ముందు మరెన్నో నిర్వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, టోర్నమెంట్ నిర్వాహకులు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## చిమిర్యాల గ్రామంలో బిజెపి మహా సంపర్క్ అభియాన్ కార్యక్రమం



**సంస్థాన్ నారాయణపురం. ఆగస్టు 3. (జనంసాక్షి):**
రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల దృష్ట్యా బీజేపీ రాష్ట్ర శాఖ పిలుపుమేరకు "ఇంటింటికీ బిజెపి,ప్రతి ఇంటికి పోలింగ్ బూత్ అధ్యక్షుడు" అనే కార్యక్రమంలో భాగంగా చిమిర్యాల భూత్ అధ్యక్షుడు బోడ శివకుమార్ ఆధ్వర్యంలో బూత్ సమావేశం నిర్వహించడం జరిగింది.తదనంతరం చిమిర్యాల గ్రామంలోని గడప గడపకు తిరుగుతూ బిజెపి కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరిస్తూ కాంగ్రెస్ వైఫల్యాలను ఎండగడుతూ విస్తృత ప్రచారం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా దోనూరు వీరారెడ్డి పాల్గొని మాట్లాడుతూ రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో అమలు కానీ ఆరు గ్యారంటీ లతో బూటకపు హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలను నిట్ట నిలువునా మోసం చేసిన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పాలని భారతీయ జనతా పార్టీ అభ్యర్థులను గెలిపించాలని, ఆయన ప్రజలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా బిజెపి అభ్యర్థులకు మద్దతు తెలియజేస్తూ ప్రజల చేత 9240015366 నెంబర్ కు మిస్డ్ కాల్ ఇప్పించడం జరిగింది,ఈ కార్యక్రమంలో మండల శాఖ అధ్యక్షులు సుర్వి రాజు గౌడ్,చిమిర్యాల మాజీ సర్పంచ్ గడ్డం స్వామి మండల ఉపాధ్యక్షులు సుర్వి వెంకటేశం గౌడ్, సంపతి సుధాకర్ రెడ్డి,బూత్ అధ్యక్షులు బోడ శివకుమార్,కేశాని యాదయ్య,దండుగల నాగేష్,సుర్కంటి నర్సిరెడ్డి సుర్కంటి రవీందర్ రెడ్డి,ఎల్లరాజు శ్రీను,సుర్వి కుమార్,చెరుకు గణేష్,చెరుకు కిరణ్,చిన్ని సంతోష్ తదితరులు పాల్గొన్నారు.



## ఆర్థిక సహాయం

**రైతులు ఆత్మహత్యలకు పాల్పడడం బాధాకరం:గార్లపాటి శివారెడ్డి**

**పెన్ పహాడ్ ఆగస్ట్ 03 (జనంసాక్షి) :**
జగదేవపూర్ మండలంలోని తిగుల్ గ్రామానికి చెందిన మరో రైతు బునారి నరేందర్ అప్పుల పాలై ఇటీవల ఉరి వేసుకుని హాత్మహత్య చేసుకొని మృతి చెందగా అతనికి కుమార్తె ఇద్దరు కుమారులు ఉన్నారు కాగా మరో మారు మానవత్వాన్ని చాటుకున్న సూర్యాపేట జిల్లా పెన్ ఫహాడ్ మండలం లింగాల గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకురాలు గార్లపాటి స్వర్గ శ్రీనివాస్ రెడ్డి కుమారుడు గార్లపాటి శివారెడ్డి తిగుల్ గ్రామానికి విచ్చేసి స్థానిక పిఎసిఎస్ డైరెక్టర్ కామల్ల భూమయ్యతో కలిసి ఆదివారం మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి కుమార్తె పేరున రూ. 20000వేల ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ సందర్భంగా శివారెడ్డి మాట్లాడుతూ రైతులు ఆత్మహత్యకు పాల్పడడం ఎంతో బాధాకరమని ఇలాంటి కుటుంబాలను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ ఐలయ్య, యూత్ నాయకులు మహేందర్ రెడ్డి, కరుణాకర్ రెడ్డి, మనోజ్, నిఖిల్ రెడ్డి, లోకేష్,తదితరులు పాల్గొన్నారు..

## బిజెపి మండల అధ్యక్షులు చీర్క సురేష్ రెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటికి బిజెపి కార్యక్రమం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు

**భువనగిరి రూరల్,ఆగష్టు 3(జనంసాక్షి)**
మండలం లోని హన్మాపూరం గ్రామం లో బిజెపి మండల శాఖ అధ్యక్షులు చీర్క సురేష్ రెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటికి బిజెపి కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు,జిల్లా అధ్యక్షులు అశోక్ గౌడ్ హాజరై మాట్లాడుతూ గ్రామీణ అభివృద్ధి బిజెపితోనే సాధ్యమని గ్రామాల అభివృద్ధి కోసం నరేంద్ర మోడీ ప్రభుత్వం కృషిచేసిందని అన్నారు.గత అసెంబ్లీ ఎన్నికల్లో మార్పు పేరుతో తెలంగాణ ప్రజలను కాంగ్రెస్ దారుణంగా మోసం చేసింది తెలంగాణలో పదేళ్ల బిఆర్ఎస్ అరాచక పాలనకు కొనసాగింపుగా కాంగ్రెస్ పాలన ఉంది నెరవేర్చని హామీలు అవినీతి విధానాలు అసమర్థ పాలన అస్తవ్యస్త ఆర్థిక విధానాలు మరియు పేదల అణగారిన వర్గాల పట్ల నిర్లక్ష్యం తెలంగాణలో కొనసాగుతున్నాయి త్వరలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికలలో ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని అన్నారు.



స్థానిక సంస్థల ఎన్నికలలో బిజెపి అభ్యర్థులను గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శులు నాగు వినోద్ కుమార్, మాటూరి అనిల్ గౌడ్, జిల్లా కౌన్సిల్ మెంబర్ బబ్బూరి సురేష్ గౌడ్, స్థానిక సంస్థల మండల ప్రబారి క్యాసాని శ్రీనివాస్ యాదవ్, వెంకటేష్ కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు పడమటి మాణిక్యం రెడ్డి, మండల కార్యదర్శి ఎర్రబోయిన జ్ఞానేశ్వర్ బూత్ అధ్యక్షులు గజ్జి నాగరాజు, రంగ బాలకృష్ణ, నాయకులు సాధినేని ఉపేందర్, గజ్జి నరేష్, తోటకూరి వెంకటేష్, వంగేటి వేణు రెడ్డి, శ్రీరామ్ యాదవ్, కుసుమ వేణుగోపాల్, తుమ్మేటి కొండల్, వల్లబోజు సంతోష్, శేఖర్, సోమ రాజేష్, విట్టల శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.



## రణభేరి సభకు తరలి వెళ్లిన ఆర్యవైశ్యులు

**కోదాడ, ఆగస్టు 3 (జనంసాక్షి):**
హైదరాబాదులో జరిగే వైశ్య రాజకీయ రణభేరి సభకు కోదాడ పట్టణం నుంచి ఆర్యవైశ్యులు పెద్ద ఎత్తున తరలి వెళ్లారు. జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు వెంపటి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో ర్యాలీని ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ రాబోవు అన్ని ఎన్నికలలో అన్ని పార్టీలు తమ జనాభా ప్రాతిపదికన తమకు అవకాశాలు కల్పించాలన్నారు. ఆర్యవైశ్యులకు ఏ పార్టీలో అవకాశం కల్పించిన అందరూ కలిసికట్టుగా ఉండి గెలిపించుకోవాలని సూచించారు. సామాజిక సేవా కార్యక్రమాలు, వ్యాపారాల్లో ముందున్న ఆర్య వైశ్యులు రాజకీయంగా ఎదిగినప్పుడే తగిన గుర్తింపు వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో రాజకీయ విభాగం అధ్యక్షులు కుక్కడపు బాబు, ఉపాధ్యక్షులు బండారు శ్రీను, గరినే శ్రీధర్, ఓరుగంటి ప్రభాకర్, గురునాథం, గాదంశెట్టి శ్రీను, యాద సుధాకర్, పురుషోత్తం, పైడిమర్రి నారాయణరావు, వెంకటనారాయణ, వంగవీటి శ్రీను, పత్తి నరేందర్, నూనె నాగన్న, పైడిమర్రి సతీష్, వంగవీటి లోకేష్, నాగరాజు, చీదెళ్ల హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.



## ఆరుట్ల వెంకటేష్ యాదవ్ కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన బిజెపి నాయకులు

**సంస్థాన్ నారాయణపురం ఆగస్టు 3 (జనంసాక్షి):**
సంస్థాన్ నారాయణపురం మండల పరిధిలోని చిమిర్యాల గ్రామానికి చెందిన భారతీయ జనతా పార్టీ మాజీ మండల ఉపాధ్యక్షులు ఆరుట్ల వెంకటేష్ యాదవ్ ఇటీవల మరణించడంతో వారి పిల్లల భవిష్యత్తు నిమిత్తం బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు డా%శ్రీ% గంగిడి మనోహర్ రెడ్డి ?50,000/- రూపాయల చెక్కును బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వీరారెడ్డి,మండల శాఖ అధ్యక్షులు సుర్వీరాజు గౌడ్ ద్వారా అందజేయడం జరిగింది. దానితోపాటు మండల శాఖ నుండి ?30,000/- రూపాయలు చిమిర్యాల గ్రామ శాఖ నుండి ?70,500/- రూపాయలతో కలిపి మొత్తం ?1,50,500/- రూపాయలను వారి కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా వీరారెడ్డి మాట్లాడుతూ వెంకటేష్ మరణం వారి కుటుంబంతో పాటుగా భారతీయ జనతా పార్టీకి తీరని లోటని,భవిష్యత్తులో వారి కుటుంబానికి పార్టీ అండదండగా ఉంటుందని, ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో చిమిర్యాల మాజీ సర్పంచ్ గద్దం స్వామి, మండల ఉపాధ్యక్షులు సుర్వి వెంకటేశం గౌడ్, సంపతి సుధాకర్ రెడ్డి,బూత్ అధ్యక్షులు బోడ శివకుమార్,కేశాని యాదయ్య,దండుగల నాగేష్,సుర్కంటి నర్సిరెడ్డి సుర్కంటి రవీందర్ రెడ్డి,ఎల్లరాజు శ్రీను,సుర్వి కుమార్,చెరుకు గణేష్,చెరుకు కిరణ్,చిన్ని సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## మున్నూరుకాపు సంఘం ఆధ్వర్యంలో దండి సురేష్ కి సన్మానం

**ఖమ్మం (జనంసాక్షి) :**
సిపిఐ జిల్లా కార్యదర్శి గా ఇటీవల ఎన్నికైన దండి సురేష్ దంపతుల్ని ఆదివారం మున్నూరుకాపు సంఘం నాయకులు ఘనంగా సన్మానించారు. పేదల పక్షాన పోరాడుతూ ఆ పదవికి వన్నె తేవాలని అభిలసించారు..జిల్లా సంఘం నాయకులు దండి సురేష్ ఇంటికి పెద్ద ఎత్తున తరలి వచ్చారు. పుష్పగుచ్చాలు అందచేసి శాలువాలతో సత్కరించారు. సంఘం రాష్ట్ర నాయకులు ఆకుల గాంధీ, శీలం శెట్టి వీరభద్రం ఈ కార్యక్రమానికి నాయకత్వం వహించారు.



# పబ్లిక్ క్లబ్ అభివృద్ధికి కృషి

పబ్లిక్ క్లబ్ షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణానికి భూమి పూజ
త్వరలో స్విమ్మింగ్ పుల్ నిర్మాణం
వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్, పబ్లిక్ క్లబ్ కార్యదర్శి కొప్పుల వేణారెడ్డి



**సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి):**
సూర్యాపేట పట్టణంలోని పబ్లిక్ క్లబ్ లో షాపింగ్ కాంప్లెక్ నిర్మాణానికి ఆదివారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్, పబ్లిక్ క్లబ్ కార్యదర్శి కొప్పుల వేణారెడ్డి భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో తాను కార్యదర్శిగా ఉన్నప్పుడు 51 షాపులతో షాపింగ్ కాంప్లెక్స్ ను నిర్మించి పబ్లిక్ క్లబ్ కు నెలకు 3లక్షల రూపాయల వరకు ఆదాయ మార్గం వచ్చే విధంగా చేశామన్నారు.గత సంవత్సరం ఇదే తారీఖున కార్యదర్శిగా ప్రమాణ స్వీకారం చేశామని,గత పాలకవర్గం చేసిన అవినీతిని తప్పిదాలను సరిచేయడానికి 6 నెలల సమయం పట్టిందని అన్నారు.త్వరలో 365 రోజులు సూర్యాపేట పట్టణ ప్రజలకు, పబ్లిక్ క్లబ్ సభ్యులకు అందుబాటులో ఉండేలా స్విమ్మింగ్ పుల్ నిర్మాణం చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు అంజద్ అలి, పబ్లిక్ క్లబ్ ఉపాధ్యక్షుడు మర్రు హనుమంతరావు, కోశాధికారి కక్కిరేణి శ్రీనివాస్, కార్యవర్గ సభ్యులు శనగాని రాంబాబు, బత్తిని వెంకటేశ్వర్లు,ఫరిదోద్దీన్ అహ్మద్, పోలేబోయిన నర్సయ్య యాదవ్, గవ్వ కేశవ రెడ్డి,రాచకొండ శ్రీనివాస్, నిమ్మల వెంకటేశ్వర్లు, చల్లా సత్యనారాయణ, పబ్లిక్ సీనియర్ సభ్యులు కుమ్మరికుంట్ల లింగయ్య, వెలుగు కరుణాకర్, సంపత్,దుర్గారావు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సిద్ధార్థ హైస్కూల్ పూర్వ విద్యార్థుల
# ఆత్మీయ సమ్మేళనం

స్నేహితుల దినోత్సవం రోజున కలిసిన పూర్వ విద్యార్థులు

**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):**
జిల్లా కేంద్రంలోని సిద్ధార్థ హైస్కూల్ లో 1989- 90 విద్యా సంవత్సరపు ఎస్ఎస్ సీ బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాన్ని ఆదివారం ఆ పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఎన్నో ఏళ్ల తర్వాత కలుసుకున్న వారంతా ఆత్మీయంగా పలకరించు కొని భావోద్వేగానికి లోనయ్యారు. స్నేహితుల దినోత్సవం రోజున ఒక చోట చేరి సందడి చేశారు. ఈ సందర్భంగా స్కూల్ కరస్పాండెంట్ మర్రు హనుమంతరావును ఘనంగా సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తమ పాఠశాలలో చదువుకున్న నాటి విద్యార్థులంతా నేడు వివిధ ఉన్నత స్థాయిలలో ఉండటం పట్ల ఆనంద వ్యక్తం చేశారు. ఎంతో మంది విద్యార్థులు ఉజ్వల భవిష్యత్తుకు సిద్ధార్థ హై స్కూల్ పునాది వేసిందన్నారు. నాటి విద్యార్థులు మాట్లాడుతూ తాము 2013లో మొదటిసారిగా పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని నిర్వహించామన్నారు. తమతో చదువుకున్న విద్యార్థికి ఆర్థిక చేయూతని అందించామని తెలిపారు. మరలా 12 ఏళ్ల తర్వాత స్నేహితుల దినోత్సవం రోజున తామంత ఒకచోట కలుసుకోవటం ఆనందంగా ఉందన్నారు. సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొని ఆనందాన్ని పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో రాధిక, శిరీష, శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, విజయ్ కుమార్, హనుమంతరావు, విజయకృష్ణ, మంజుల, వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.



## స్థానిక ఎన్నికలలో బిజెపి గెలుపు ఖాయం

**భూదాన్ పోచంపల్లి, ఆగస్టు 02 (జనం సాక్షి):**
బీజేపీ విజయం ఖాయం అని జాతీయ దళిత మోర్చా కార్యవర్గ సభ్యులు వేముల అశోక్ అన్నారు. భూదాన్ పోచంపల్లి పట్టణ కేంద్రంలో స్థానిక ఎన్నికలపై భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు మేకల రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా జాతీయ దళిత మోర్చా కార్యవర్గ సభ్యులు వేముల అశోక్ పాల్గొని మాట్లాడుతూ జరగబోయే స్థానిక ఎన్నికలలో బిజెపి అభ్యర్థులను పోటీలో నిలబడి విజయం సాధించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి యెన్నం శివ కుమార్, అసెంబ్లీ కన్వీనర్ చిక్క కృష్ణ, జిల్లా కౌన్సిలర్ నెంబర్ పల్లెకాడి బసవయ్య గౌడ్, కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు మేకల చొక్కా రెడ్డి, గంజి బసవలింగం, చెరుకు వెంకటేష్, గుండ్ల రాజు యాదవ్, ఉపాధ్యక్షులు సూర్వి శ్రీనివాస్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# అన్ని బంధాల కంటే స్నేహబంధం ఎంతో విలువైనది

మహర్షి డిగ్రీ కళాశాలలో ఘనంగా స్నేహితుల దినోత్సవ వేడుకలు

**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):**
జిల్లా కేంద్రంలోని 60 ఫీట్ రోడ్డులో గల మహర్షి డిగ్రీ కళాశాలలో ఆదివారం స్నేహితుల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఒకరికొకరు ఫ్రెండ్షిప్ బ్యాండ్స్ కట్టుకొని స్నేహితుల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపి ఆనందం వ్యక్తం చేశారు. అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ పల్లె నగేష్,కరస్పాండెంట్ నారాయణ ప్రవీణ్ రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ జిన్నె రమాదేవి మాట్లాడుతూ అన్ని బంధాల కంటే స్నేహబంధం ఎంతో విలువైనది,సృష్టిలో అత్యంత మధురమైనది స్నేహమని అన్నారు. ప్రపంచంలో స్నేహానికి మించింది ఏమీ లేదని, స్నేహం ఒక్కటే శాశ్వతమని తెలిపారు. కులాలకు, మతాలకు అతీతమైనది స్నేహమని అన్నారు. విద్యార్థులంతా



కలిసి స్నేహితుల దినోత్సవ వేడుకలు నిర్వహించుకోవడం ఆనందంగా ఉందన్నారు.

# రోటరి క్లబ్ అఫ్ ఇన్ భద్ర సారపాక 24వ ప్రమాణ స్వీకారం

**బూర్గంపహాడ్ ఆగష్టు 03 (జనంసాక్షి) :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్ మండలం సారపాక రోటరి క్లబ్ అఫ్ ఇన్ భద్ర 24వ ప్రమాణ స్వీకార కార్యక్రమం శనివారం రాత్రి 7 గంటలకు కళాభారతి ఆడిటోరియం లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఐటీసీ పి ఎస్ పి డి, భద్రాచలం యూనిట్ హెడ్ రోటేరియన్ శైలేందర్ కుమార్ సింఘ్ హాజరై నూతన కార్యవర్గాన్ని అభినందించి, రోటరీ సేవల పట్ల తమ ప్రశంసలు వ్యక్తం చేశారు. గౌరవ అతిధి, ఇన్స్టలేషన్ ఆఫీసర్ గా రోటరీ జిల్లా గవర్నర్ రోటేరియన్ రామ్ ప్రసాద్ నూతన అధ్యక్షులు రోటేరియన్ కునిశెట్టి రాంబాబు, కార్యదర్శి రో. చాంద్ బాషా, కోశాధికారి, బోర్డు అఫ్ డైరెక్టర్స్ లచే ప్రమాణ స్వీకారం చేయించి అధికార బాధ్యతలు అప్పగించారు. సభ్యుల నియామక అధికారి (ఇండక్షన్ ఆఫీసర్) గా అసిస్టెంట్ గవర్నర్ రో. శ్రీ మహాలక్ష్మి నూతన సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించి క్లబ్లోకి



ఆహ్వానించారు. రోటరాక్ట్ క్లబ్ నూతన కార్యవర్గ సభ్యులుగా ప్రెసిడెంట్ రో. విద్యావాణి, కార్యదర్శి మల్లి కార్జున్, క్లబ్ డైరెక్టర్స్ ప్రమాణ స్వీకారం చేసి క్లబ్ బాధ్యతలను స్వీకరించారు. అనంతరం భద్రాచలం మహిళా సమితి వారి చేతుల మీదుగా బూర్గంపహాడ్ మండలంలో ప్రభుత్వ పాఠశాలలో చదివి ప్రతిభ కనపరిచిన 12 మంది విద్యార్థులకి పదివేల రూపాయల చొప్పున స్కాలర్షిప్స్ అందజేశారు. అలాగే రోటరీ జిల్లా గవర్నర్ పర్యటనలో భాగంగా మొక్కలు నాటడం, వికలాంగులకు వీల్ చైర్స్ డొనేషన్ కార్యక్రమాలను చేపట్టారు. ఈ కార్యక్రమంలో రో. సభ్యులు ఇమ్మీడియేట్ పాస్ట్ ప్రెసిడెంట్ డి వి ఏం నాయుడు, శ్యామ్ కిరణ్, భాస్కర్, జయంత్ కుమార్ దాస్, జగదీష్ తమక్, మనోజ్ చంద్రన్, డి పి రాయ్, పిడిజి శంకర్ రెడ్డి, దుర్గాప్రసాద్ పాకాల, యూవిరావు, సత్య నారాయణ, వంశీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## తులం బంగారం ఐదువేల నగదు

# దొంగలించిన వ్యక్తి అరెస్ట్



వివరాలు వెల్లడిస్తున్న సిఐ రాజశేఖర్

**పెన్ పహాడ్ , ఆగస్టు 02 (జనంసాక్షి) :** తాళం వేసి ఉన్న ఇంటిలోకి వ్యక్తి చొరబడి తులం బంగారం ఐదు వేల నగదు దొంగలించిన ఘటన మండలంలోని మేగ్యా తండా గ్రామ పంచాయతీ ఆవాసం కేవుల తండాలో జరిగింది. సూర్యాపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ రాజశేఖర్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. చివ్వెంల మండలం తుల్జారావుపేట గ్రామానికి చెందిన ధరావత్ మణి రామ్ (40)అను అతను జూలై 28 రోజున ఉదయం 11.00 గంటలకు లకవాత్ లఘుపతి ఇల్లు తాళం వేసి ఉండటం గమనించి అట్టి ఇంటిలోకి మణి రామ్ గోడ దూకి లోపలి వెళ్లి ఇంటి తాళంను గడ్డ పారతో పగులగొట్టి ఇంటిలో ఉన్న ఒక తులం బంగారం ఐదువేల నగతదును దొంగిలించుకొని దొంగ సోత్తుతో పారిపోయి నాడు లఘుపతి యొక్క పిర్యాదు మేరకు ఎస్సై గోపికృష్ణ కేసు చేసి విచారణ లో బాగంగా క్లూస్ ఆదరంగా శనివారం రోజు నేరస్తుడిని తన ఇంటి వద్ద ఉండగా పట్టుబడి చేసి అతని వద్ద నుండి దొంగ సొత్తుని రికవరీ చేసి సీఐ రాజశేఖర్ అధ్వర్యంలో నిందుతుడిని రిమాండ్‌కు పంపనైనది. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# స్కిల్ యూనివర్సిటీలో వైశ్యులకు 25 శాతం సీట్లు కేటాయించాలి

తేలుకుంట్ల చాణక్య ఆధ్వర్యంలో ఆర్యవైశ్య రణభేరి మహాసభకు బయలుదేరిన గుర్రంపోడు మండల ఆర్యవైశ్య నాయకులు

**గుర్రంపోడు ఆగస్టు 03 (జనంసాక్షి)** ఆదివారం హైదరాబాద్ నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్ లో నిర్వహించనున్న ఆర్యవైశ్య రణభేరి మహాసభకు గుర్రంపోడు మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు తేలుకుంట్ల చాణక్య ఆధ్వర్యంలో మండల ఆర్యవైశ్య సంఘం నాయకులు భారీ సంఖ్యలో తరలి వెళ్లారు.. ఈ సందర్భంగా గుర్రంపోడు మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు తేలుకుంట్ల చాణక్య మాట్లాడుతూ.. త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికలల్లో తమకు తగిన ప్రాధాన్యం కల్పించాలని, వైశ్య కమిషన్ ఏర్పాటు చేయాలని, ప్రభుత్వం నామినేటెడ్ పదవుల్లో తమకు తగిన ప్రాధాన్యం కల్పించాలని అన్నారు. స్కిల్ యూనివర్సిటీలో వైశ్యులకు 25 శాతం సీట్లు కేటాయించాలని, విదేశీ విద్య సహాయనిధిని ఏర్పాటు చేసి, వైశ్య విద్యార్థులకు ప్రభుత్వ సహాయం అందించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం మాజీ అధ్యక్షులు సముద్రాల దైవా దీనం,ఆర్యవైశ్య సంఘం నాయకులు దాచేపల్లి




వెంకటయ్య,గంగిశెట్టి హరికృష్ణ, వందనం లక్ష్మయ్య, మంచికంటి సతీష్,మంచికంటి కృష్ణమూర్తి,కోటేష్,దాస శంకర్, వందనపు సత్యనారాయణ, పోలా శ్రీనివాసులు,సోమ బిక్షపతి, దాచేపల్లి శ్రీధర్,రాఘవేంద్ర,ఓరుగంటి పద్మాకర్,జగన్ పోలా లక్ష్మీనారాయణ,లక్ష్మీ నరసింహ,తేలుకుంట్ల రవి, పోలిశెట్టి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# సెప్టెంబర్ 7న సనాతన ధర్మ పరిరక్షణ రౌండ్ టేబుల్ సమావేశం

**సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి):** సెప్టెంబర్ 7న సూర్యాపేటలో సనాతన ధర్మ పరిరక్షణ కోసం రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహిస్తున్నట్లు స్వామిజీలు మౌన స్వామి, సత్యనారాయణ స్వామి, సప్తరుషి యోగా కేంద్రం నిర్వాహకులు యోగా గురువు బీరెల్లి చంద్రారెడ్డి తెలిపారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని జియో ఆఫీస్ పైన భానుపురి ఉన్నత యోగ సాధన మండలి, సూర్యాపేట దేవాలయాలు, ధార్మిక సంఘాల ఐక్య వేదిక సౌజన్యంతో సప్తరుషి యోగా కేంద్రం నిర్వాహకులు బీరెల్లి చంద్రారెడ్డి ఆధ్వర్యంలో గత 15 రోజులుగా జరుగుతున్న జీవన యోగ ఉచిత శిక్షణ ముగింపు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన వారు మాట్లాడుతూ ఈ రౌండ్ టేబుల్ సమావేశం నందు 50 మంది పీఠాధిపతులు పాల్గొంటా రని చెప్పారు. సూర్యాపేట పట్టణ ప్రముఖులు, ఆధ్యాత్మికవేత్తలు,ప్రజలు పెద్దసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. స్వామిజీలు మౌనస్వామి, సత్యనారాయణ భక్తులకు అనుగ్రహ భాషణం చేశారు. యోగాతో సంపూర్ణ ఆరోగ్యం కలుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖులు,యోగా గురువులు, సాధకులు తదితరులు పాల్గొన్నారు.

## గాలి కొండలు గౌడ్ ఆధ్వర్యంలో

# ఉచిత మెగా వైద్య శిబిరం



**గుర్రంపోడు ఆగస్టు 03 (జనంసాక్షి) :** గుర్రంపోడు మండల కాంగ్రెస్ నాయకులు గాలి కొండలు గౌడ (రమేష్ బాబు) ఆధ్వర్యం లో ఆదివారం గుర్రంపోడు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హైదరాబాదు కామినేని హాస్పిటల్ వారి సౌజన్యంతో స్త్రీల వైద్య నిపుణులు డాక్టర్ పి లిఖిత, డాక్టర్ జి బ్రిహిత లు సుమారు 100 మంది మహిళలకు బీపీ,షుగర్,గర్భకోశ సంబంధ వ్యాధుల పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను అందజేశారు. ఈ సందర్భంగా మండల కేంద్ర ప్రజలు మాట్లాడుతూ హైదరాబాదు కామినేని హాస్పిటల్ వారి సహకారంతో స్త్రీలకు సంబంధించిన వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేయడానికి కృషిచేసిన కాంగ్రెస్ మండల నాయకులు గాలి కొండలు(రమేష్ బాబు)కు అభినందనలు తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు జల యాదయ్య, షేక్ సయ్యద్ మియా,రావుల సైదులు (పుల్లయ్య)గౌడ్,సైదులు,రావుల కళ్యాణ్ గౌడ్, పాత్రికేయులు వడ్డేగోని రాంబాబు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ముక్తాపూర్‌లో వైభవంగా కంఠమహేశ్వర స్వామి బోనాలు

**భూదాన్ పోచంపల్లి, ఆగష్టు 2 (జనంసాక్షి):** పట్టణ కేంద్రంలోని ముక్తాపూర్ లో గౌడ సంఘం ఆధ్వర్యంలో శనివారం కంఠమహేశ్వర స్వామి సురమాంబకు గౌడ కులస్తులంతా భక్తిశ్రద్ధలతో బోనాల పండుగను నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని, కంఠమహేశ్వర స్వామికి బోనాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మనుకుంట్ల బాలచంద్రం గౌడ్. మాజీ ఎంపీటీసీ గుండ్ల హరి శంకర్ గౌడ్, గౌడ సంఘం అధ్యక్షులు పుట్టపాక బాలయ్య గౌడ్, చెన్నకేశవ స్వామి దేవాలయ చైర్మన్ గుండ్ల రమేష్ గౌడ్, పిఏసిఎస్ డైరెక్టర్ సిద్ధగోని రాజ మల్లేష్ గౌడ్, గౌడ సంఘం ఉప అధ్యక్షులు మునుకుంట్ల బాలరత్నం గౌడ్, కార్యదర్శి గుండ్ల దర్శన్ గౌడ్, సభ్యులు ఇట్ట మోని మహేష్ గౌడ్, పుట్టపాక రమేష్ గౌడ్, ఉదుగు బాలయ్య గౌడ్, మణికుంట్ల చంద్రమౌళి గౌడ్, కారింగు శ్రీనివాస్ గౌడ్, కొత్తపాక రాజు గౌడ్, పుట్టపాక అశోక్ గౌడ్, మునుకుంట్ల పాండుగౌడ్, తదితరులు పాల్గొన్నారు.



